ప్రజాశక్తి
మంగళవారం 25 నవంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



వీఆర్‌ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలి

ప్రజాశక్తి-కందుకూరు : గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ (సిఐటియు) పిలుపు మేరకు సోమవారం సబ్ కలెక్టర్‌కు తమ సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందజేశారు. సిఐటియు పట్టణ అధ్యక్షుడు జి రమేష్ మాట్లాడుతూ వీఆర్‌ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, అర్హులైన వీఆర్‌ఏలకు వీఆర్వోలుగా ,రికార్డ్ అసిస్టెంట్లుగా, అటెండర్లుగా, నైట్ వాచ్‌మెన్‌గా, డ్రైవర్లుగా ప్రమోషన్లు ఇవ్వాలని ఏళ్ల తరబడి నామినీలుగా పని చేస్తున్న వారిని వీఆర్‌ఏలుగా గుర్తించాలన్నారు. సిఐటియు నాయకులు ఎస్ ఎ గౌస్, వీఆర్‌ఏ సంఘం నాయకులు బి సురేష్, ఎస్‌కె హుస్సేన్, శ్రీనివాసులు,జి తిరుపతయ్య, వీఆర్‌ఏలు బి విజయలక్ష్మి, బి సుశీల, ఎస్ కే కాలేశా, కె బ్రహ్మయ్య పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పంటకాలువలు..పిల్ల కాలువలు..!

నెల్లూరు నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది.. అందుకు అనుగుణంగా ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి సాగడం లేదు..పాలకులుమారుతున్నారు. వారి తమపని తాము చేసుకుపోతున్నారు...కార్పొరేషన్ జనాభా రోజు రోజుకు పెరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి వస్తున్న ప్రజలు అపార్ట్‌మెంట్స్, నూతన నిర్మాణాల వైపు చూస్తున్నారు.. ఒకప్పుడు నెల్లూరు నగరం చుట్టూ ఉన్న పంట కాలువలు ఇప్పుడు పిల్ల కాలువలుగా మారిపోయాయి.. చిన్నపాటి వర్షానికే నగరం అతలాకుతలమవుతోంది..పంటకాలువలు తరువాత డ్రైనేజీ కాలువలుగా మార్పుచెందాయి.. అవి ఇప్పుడు పిల్లకాలువలుగా మారిపోయాయి.. కాలువలను పూడ్చేసిన కొందరు పెద్దలు అపార్ట్‌మెంట్స్, షాపింగ్ కాంప్లెక్సులు భవనాల నిర్మాణాలు చేశారు. .2016లోనే కాలువలు వెడల్పు చేస్తా మని సిఎం చంద్ర బాబు చెప్పినా ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు..ప్రస్తుతం రూ.80 కోట్లతో నగరంలోని కాలు వలను వెడల్పు చేసే ప్రక్రియను ప్రభుత్వం చేప ట్టింది...

- ◆కాలువల పునఃనిర్మాణం జరిగేనా
- ◆రూ.80 కోట్లతో టెండర్లు
- ◆2016లో సిఎం హామీ ఇచ్చినా
- ◆కాలువలను ఆక్రమించిన పెద్దలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరంలో డ్రైనేజీ వ్యవస్థ యాభై సంవత్సరాలు ఎలా ఉండో అంతకంటే దారుణంగా మారింది. ఒకప్పుడు నెల్లూరు అంటే స్టోన్‌హౌస్‌పేట, చిన్నబజార్, పెద్ద బజార్, కనకమహల్ , కాపువీధి, సంతపేట ఇప్పుడు నగర విస్తీరణ భారీగా పెరిగింది. కొత్తూరు, మాగుంట లేఔట్, సుందరయ్య కాలనీ, భక్తవత్సలనగర్, చిల్డ్రన్స్‌పార్కు, ఎన్‌టిఆర్ నగర్ ఇలా విస్తరణ జరిగింది. నగరం చుట్టుపక్కల పంట పొలాలు ఉండడంతో పంట కాలువలు పెద్దగా ఉండేవి. నెల్లూరు చెరువు నుంచి నగరం మీదుగా సుమారు 20 నుంచి 30 అడుగుల వెడల్పుతో పంట కాలువల నిర్మాణం ఉండేవి. పంట పొలాలు అంతా ఇప్పుడు రియల్ ఎస్టేట్‌గా మారి అపార్ట్‌మెంట్, ఇంటి నిర్మాణాలు జరిగాయి. కాల క్రమంలో నగరంలోని ప్రధాన పంట కాలువలు మున్సిపాలిటీ డ్రైనేజీ కాలువలుగా మారాయి. ఈ కాలువలపై పేదలు ఇళ్ల నిర్మాణం చేసుకున్నారు. కాలువల జోలికి వెళ్లకుండా ఉన్నందుకే చిన్నచిన్న గుడిసెలు, రేకుల ఇళ్ల నిర్మాణం జరిగింది. నగరంలోని పెద్దలు ఈ పంట కాలువను పూడ్చి వేసి హోటళ్లు, అపార్ట్‌మెంట్స్, ఇళ్ల నిర్మాణం చేపట్టారు. రాజకీయ నేతల ప్రోత్సాహంతో మున్సిపల్ అధికారులు వాటి జోలికి వెళ్లకపోవడంతో ఇప్పుడు ఆ కాలువలు పిల్లకాలువలుగా మారిపోయాయి. కొందరు కాలువలను పూర్తిగా పూడ్చేసి నిర్మాణాలు చేశారు. ఎక్కడ ఏ కాలువ ఉందో ఈ తరానికి తెలియకుండా పోయింది.

చినుకు పడితే జనజీవనం అస్తవ్యస్తం..!

నెల్లూరులో ఒక అర్థగంట వర్షం పడితే నగర జీవనం అస్తవ్యస్తంగా మారుతోంది. ఇందుకు ప్రధాన కారణం డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడమే. నెల్లూరు చెరువు నిండిన తరువాత వచ్చే నీరుతోపాటు, వర్షపు నీరు బయటకు వెళ్లడానికి ఎలాంటి అవకాశాల్లేవు. నగరంలోని గాంధీబొమ్మ, చిన్న, పెద్ద బజార్లు, పాత జెడ్‌పి కార్యాలయం, కలెక్టరేట్, మద్రాసు బస్టాండ్ ప్రాంతం అంతా నీటితో మునిగి పోతోంది. పాదచారులు, వాహనదారులు చుక్కలు చూస్తున్నారు. కాంగ్రెస్, టిడిపి, వైసిపి నాయకుల రాజకీయ ప్రాభల్యం కోసం నగరాన్ని నరకంగా మార్చారు. పెద్దలు చేసిన ఆక్రమణలను ప్రోత్సహించారు. ఆ భవనాల జోలికి వెళ్లకుండా రాజకీయ జోక్యం ఉండడంతో మున్సిపల్ అధికారులు కన్నెత్తి చూడలేదు. అందుకే ఇప్పుడు చిన్నపాటి వర్షానికే నగరం ఇబ్బందులు పడుతోంది., ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో మరింత దుర్భర పరిస్థితులు కనిపిస్తాయి..

అన్నమయ్య సర్కిల్ వద్ద మూడు అడుగులకు కుదించుకు పోయిన కాలువ

2016లో వర్షబీభత్సం..!

నెల్లూరు నగరం ఒకసారి కాదు. అనేక సార్లు వరద, వర్ష బీభత్సం చూసింది. 2016లో భారీ వర్షాలు కురియడంతో నగరం 70 శాతం వరద నీటిలో మునిగిపోయింది. నెల్లూరు చెరువు నిండి అక్కడ నుంచి వచ్చిన నీరు, వర్షపునీరు బయటకు వెళ్లడానికి అవకాశం లేకపోవడంతో నగరంపై పడింది. దాదాపు వారం రోజులు నగరం వరదలో చిక్కుకుంది. అప్పటి ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబునాయుడుతోపాటు 30 మంది ఐఎఎస్ అధికారులు, ఐదు వేల మంది తహశీల్దార్లు, ఆర్‌ఐ, సర్వేయర్లతో మూడు రోజులు నెల్లూరులోనే ఉన్నారు. కారణాలను సిఎం స్వయంగా పరిశీలించారు. రెవెన్యూ మున్సిపల్ అధికారులు సర్వేనిర్వహించారు. పంట కాలువలు, డ్రైనేజీ కాలువలు పూర్తిగా ఆక్రమణకు గురయ్యాయని, అందుకే నీరు బయటకు వెళ్లడానికి అవకాశం లేక నగరంపై పడ్డాయని నిర్ధారించారు. నగరం మొత్తం మ్యాపింగ్ ఇచ్చారు. నెల రోజుల్లో మొత్తం కాలువలను పునరుద్ధరిస్తామని సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అప్పటి వరకు అమలుకు నోచుకోలేదు. కొందరు పెద్దలు తమ ఆస్తులు కోట్లలో నష్టపోతామని రాజకీయ నేతల వద్ద రాయబేరాలు చేయడంతో అప్పటి పనులకు బ్రేక్ పడిందని సమాచారం. ఇప్పుడు అదే పరిస్థితులు కనిపిస్తున్నాయి. చిన్న చిన్న విషయాలను పేదలను బూచిగా చూపి ప్రభుత్వం పెద్దల ఆక్రమణలు జోలికి వెళ్లడం లేదు.

కాలువలుగా మార్పుచెందాయి.. అవి ఇప్పుడు పిల్లకాలువలుగా మారిపోయాయి..

రూ.80 కోట్లతో టెండర్లు..!

నెల్లూరు నగరంలో ఆక్రమణలకు గురైన కాలువల పునరుద్ధరణకు మంత్రి పి. నారాయణ శ్రీకారం చుట్టారు. అందుకోసం రూ.80 కోట్లతో టెండర్లు పిలిచారు. ప్రధాన కాలువలను పునరుద్ధరించడానికి ఈ నిధులు ఖర్చు చేస్తారు. ఒకప్పుడు 20 నుంచి 30 అడుగులున్న కాలువలు ఇప్పుడు మూడు, నాలుగు అడుగులకు కుదించుకు పోయాయి. ఈ మార్గంలో నీరు వెళ్లడం గగనంగా మారింది. అందుకే వాటిని గుర్తించి వెడల్పు చేయనున్నారు. ఆక్రమణదారులు సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఒక వేళ పేదలు ఎక్కడైనా కాలువల ఆక్రమించి ఉంటే వారికి రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని, రూ.2.50 లక్షలు గృహనిర్మాణానికి చెల్లిస్తామని ప్రకటించారు. పెద్దలుండే భవనాలు తొలగించి వర్షపు నీరు వెళ్లేలా చేస్తామని తెలిపారు. ఇది నగర భవిష్యత్తుకు మంచి నిర్ణయమే అయినా ఏమేరకు అమలు జరుగుతుందో చూడాలి.

26న సమ్మెను జయప్రదం చేయాలి

కార్మిక సంఘాలు పిలుపు

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను అమలు చేయాలని విడుదల చేసిన ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ ఈ నెల 26వ తేదిన దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెను జిల్లాలో విజయవంతం చేయాలని కార్మిక సంఘాల ప్రతినిధి వర్గం పిలుపు నిచ్చింది. సోమవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో కార్మిక సంఘాల ప్రతినిధులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ కార్మికులుఉద్యమాలు నిర్వహించి కొన్ని చట్టాలను సాధించుకున్నారన్నారు. సంస్కరణల పేరుతో 29 చట్టాలన్నింటినీ కేవలం 4 లేబర్ కోడ్స్‌గా మార్పు చేసి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు లాభం చేకూరేందుకు అనువుగా నిర్ణయం తీసుకున్నారన్నార న్నారు. నాటి నుంచి నేటి వరకు 6 సార్లు దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెలు చేసి లేబర్ కోడ్లు అమలు కాకుండా అడ్డుకోగలిగాయన్నారు. ఇటీవల బిహార్‌లో ఎన్నికలు నిర్వహించి ఫలితాలు కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చిన నేపథ్యంలో నిస్సిగ్గుగా ఈ నెల 21వ తేది నుంచి లేబర్ కోడ్స్‌ను అమలు చేయాలని నోటిఫై చేస్తు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసు కుందన్నారు. ఈ చర్య కార్మిక వర్గానికి నష్టదాయకమన్నారు. వీ నేపథ్యంలో వాటిని వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలల్లో, జిల్లాల్లో కార్మిక వర్గాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలన్నింటినీ కలుపుకోని ఈ నెల 26న నిరసన ధర్నాకార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఈ క్రమంలో నగరంలో జరిగే, నిరసన ధర్నాను జయప్రదం చేయాలన్నారు.ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శంకర్ కిషోర్, ఐఎఫ్‌టియు జిల్లా కన్వీనర్ కె.రాంబాబు బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించి ఓటు బ్యాంకుగా మార్పు చేసుకొనేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఇటువంటి సంస్కరణకు పూనుకుందని విమర్శించారు. వీటిని వ్యతిరేకించాలని పిలుప నిచ్చారు. ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా కన్వీనర్ ఎం.బసవరాజు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌కె షాన్‌వాజ్, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్‌లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కార్మిక సంఘాల నాయకులు

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు :పలు సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి వచ్చే అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్‌వో విజయకుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీధర్‌రెడ్డి, డి ఆర్ డి ఏ పీడీ నాగరాజుకుమారి, డ్వామ పిడి గంగాభవాని, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు రఘు రామ రాజు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

ఎస్‌పి కార్యాలయంలో..

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో 113 ఫిర్యాదులు స్వీకరించారు. వాటన్నింటినీ చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం చేస్తామని యస్.పి. డాక్టర్ అజిత వేజెండ్ల పేర్కొన్నారు.

కందుకూరు :స్థానిక పురపాలకసంఘం కార్యాలయములో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదులు,డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి ఐదు ఆర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ కె. అనూష తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే 9177700267నకు ఫోన్ ద్వారా కూడా తెలియజేయవచ్చునని కమిషనర్ తెలిపారు.

'మేయర్ మా కొద్దు'..!

40 మంది కార్పొరేటర్లు వినతి -జెసికి అవిశ్వాస నోటీసు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

"మేయర్ స్రవంతి మా కొద్దు " అంటూ 40 మంది కార్పొరేటర్లు కలెక్టరేట్‌లో వినతి పత్రం సమర్పించారు. సోమవారం టిడిపికి చెందిన కార్పొరేటర్లు మేయర్ పోట్లూరు స్రవంతికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం సమర్పించారు. మేయర్ స్రవంతి ఎన్నికై సోమవారానికి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుంది. మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆమెను తొలగించడానికి టిడిపి సిద్ధమైంది. ఆదివారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించిన మంత్రి పి.,నారాయణ, ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాలతో కార్పొరేటర్లు సంతకాలు చేసి, అవిశ్వాసన తీర్మాన నోటీసులు తీసుకొని ప్రదర్శనగా కలెక్టరేట్‌కు వచ్చారు.జెసిని కలిసి నోటీసులు అందజేశారు.వెంటనే సమావేశం ఏర్పాటు చేసి, ఆమెను తొలగించాలని కోరారు. టిడిపి నేత, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ నేతృత్వంలో కార్పొరేటర్లు వెళ్లారు. నాలుగు సంవత్సరాల కాలంలో మేయర్ కేవలం ఏడు కౌన్సిల్ సమావేశాలు మాత్రమే నిర్వహించారని, ప్రజలు కార్పొరేటర్ల విశ్వాసం మేయర్ ఎప్పుడో కోల్పోయారని, మేయర్ పదవి అడ్డంపెట్టుకొని ఆమె భర్త జయవర్ధన్ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, క్రిమినల్ కేసులు ఎదుర్కొని, జైలుకు వెళ్లారని పేర్కొన్నారు. కార్పొరేషన్‌ను గాడిలో పెట్టేందుకు వెంటనే కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని, నూతన మేయర్‌ను ఎన్నుకుంటామని తెలిపారు.

జెసికి అవిశ్వాస నోటీసులు వినతిపత్రం ఇస్తున్న కార్పోరేటర్లు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు పామూరు రోడ్డులో లైన్ వర్క్ ఉన్న నేపథ్యంలో మంగళవారం ఉదయం 9:30 నిమిషాల నుండి మధ్యా హ్నం 01:00 గంట వరకు 11 కెవి పామూరు రోడ్డు ఫీడర్‌లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయ నున్నట్లు కందుకూరు అసిస్టెంట్ ఇంజనీర్ నరసింహం తెలిపారు. ఫీడర్ పరిధిలోని గాయత్రీ నగర్, కొత్త కుమ్మరిపాలెం,ప్రశాంతి నగర్, సింహాద్రి నగర్‌లోని కొంత ప్రాంతాల్లో విద్యుత్ ఉండనది తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

పన్ను బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-కందుకూరు : పురపరిపాలన శాఖ ఆదేశాలమేరకుకందుకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్ను, మంచినీటి కుళాయి బకాయిలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో 2025 మార్చి వరకు వున్న పన్ను బకాయిదారుల కుళాయి కనెక్షన్ నిలుపుదల చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు కమిషనర్ కె అనూష తెలిపారు. ఇంటి పన్ను,మంచినీటి కుళాయి బకాయిలు మొత్తం పురపాలకసంఘం కౌంటర్‌లో గాని వార్డు సచివాలయాల యందు లేదా వెబ్సైట్ నందు లేదా పురమిత్ర యాప్ నందు చెల్లించి పురపాలకసంఘం అభివద్ధికి తోడ్పడాలని కోరారు.

'చంద్రన్న విద్యుత్ వెలుగులు'

ప్రజాశక్తి -నెల్లూరు :రూరల్ నియోజకవర్గ పరిధిలోని మొగళ్లపాలెంలో చంద్రన్న విద్యుత్ వెలుగులు కార్యక్రమాన్ని రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు లేనివేళ అభివద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కుటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ పథకంలోమొత్తం 26 ప్రాంతాల్లో 3 ఫేజ్ విద్యుత్ పనులు జరిగాయన్నారు. అందులో 19 ప్రాంతాల్లో పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలిన 7 ప్రాంతాల్లో పనులు తుది దశకు చేరాయన్నారు. వాటిని త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ , యువనేత, రాష్ట్ర నారా లోకేష్ రూరల్ అభివద్ధికి సహాయ సహకారాలు అందిస్తునందుకు రూరల్ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, ఎంపిపి బూడిద విజయ్ కుమార్, నెల్లూరు మార్కెటింగ్ కమిటీ ఛైర్మెన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, నెల్లూరు మార్కెటింగ్ కమిటీ వైస్ ఛైర్మెన్ రాపూరు చంద్రశేఖర్, జెడ్‌పి కో ఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, ఎంపీటీసీ రాపూరు చెంచమ్మ, ఉపసర్పంచ్ చల్ల నరసయ్య, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంఛార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్ పెంచలయ్య పాల్గొన్నారు.

జెడ్‌పి సిఇఒకు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులోని టిడిపి కార్యాలయంలో సోమవారం జిల్లా జెడ్‌పి సిఇఒ ఎల్ శ్రీధర్ రెడ్డి ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా పరిషత్ నుంచి కందుకూరు నియోజకవర్గానికి రావాల్సిన నిధులు, అభివద్ధిపై చర్చించారు.తొలుత కార్యాలయానికి వచ్చిన సిఇఒను ఎంఎల్‌ఎ సత్కరించారు.

సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి -సైదాపురం :మండలంలోని రామసాగరం సచివాలయంలో ఎంపిడిఒ రామ్మోహన్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈకెవైసి, మ్యాండేటరీ బయో మెట్రిక్ అప్డేట్, రైతన్న మీకోసం సర్వేల ప్రోగ్రెస్ గురించి అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.



సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్

ప్రజాశక్తి-నెల్లూరు

మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు నవంబర్ 30వ తేదీ లోపు పరిష్కరిం చకపోతే విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె చేపడతామని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లా యిస్ యూనియన్ (సిఐటియు) హెచ్చరించింది. ఈ మేరకు ఆ సంఘం నాయకులు డిప్యూటీ కమిషనర్ చెన్నుడుకి సోమవారం వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోరుతూ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట చేస్తున్న ధర్నా సోమవారం నాటికి 21వ రోజుకు చేరింది. ఈ సందర్భంగాసిపిఎం నగర ,రూరల్ నియోజకవర్గ కార్యదర్శులు కత్తి శ్రీనివాసులు, కొండా ప్రసాద్‌లు మాట్లాడుతూ నగర పాలక సంస్థ ప్రధాన గేటు ఎదుట శిబిరం వేసి గత 20 రోజుల నుంచి ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ధర్నా చేస్తున్నారన్నారు. దీనిపై అధికారులు స్పందించకపోవడం శోచనీ యమన్నారు. మున్సిపల్ కార్మికులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, ఇచ్చిన మాట ప్రకారం సమ్మె కాలం జీతం ఇవ్వాలని అడుగుతున్నారన్నారు. అన్ని విభాగాల ఆప్కాస్ ఉద్యోగులు ఆందోళన చేస్తుంటే అధికారులు, పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు.పాలకులు అధికారుల తీరు మారకపోతే నవంబర్ 30వ తేదీ తదుపరి విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె చేపడుతామన్నారు. అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు రూరల్ కార్యదర్శి కే పెంచల నరసయ్య అధ్యక్షులు పి సుధాకర్ , నాయకులు ఎన్. మాలకొండయ్య, కోటేశ్వం ాంరావు, ఎస్‌కె ఖలీల్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అశోక్, ఎం శ్రీనివాసులు, లోకేష్,సునీల్, వజ్రమ్మ, దేశ మూర్తి,కొండమ్మ, భాగ్యమ్మ, కామాక్షమ్మ సలోమి,బాలు, ముని మోహన్ బాబు, సుజాతమ్మ ఉన్నారు.

డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు :రైతుల పక్షపాతి ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.సోమవారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని సౌత్ మోపూరు గ్రామ పంచాయతీ, మొగళ్లపాళెం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ముఖ్య అతి థులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రూరల్ నియోజకవర్గంలో ప్రతి రైతుకు యూరియా అందజేస్తు న్నారు. ఇంత మంచి చేస్తున్న ముఖ్యమంత్రివర్యులు నారాచంద్ర బాబు నాయుడికి కూటమి ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. కూటమి ప్రభు త్వం ఏర్పడినప్పటి నుండి రైతులకు పంట వేసేందుకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా ఇప్పటికే రెండు విడతలు నగదును రైతులకు అందజేశామన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, మార్కెటింగ్ కమిటీ ఛైర్మెన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, రూరల్ టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్ ఉన్నారు.

ఉలవపాడు :రైతన్నా-మీకోసం కార్యక్రమం సోమవారం మండలంలోని పట్టపు పాలెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి డి. విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగాఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరావు పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని నాగేశ్వరావు తెలిపారు జిల్లా వ్యవసాయ అధికారిని కే. శాంతి పశుసంవర్ధక శాఖ ఏడి సురేష్ నాయుడు, వ్యవసాయ శాఖ ఇన్చార్జి ఎడి కే.వీ శేషారెడ్డి, కరేడు పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీ సాయి, గ్రామ సర్పంచి ఆవుల జయరావు, ఎంపీటీసీ కాటంగారి అరుణమ్మ, నీటి సంఘాల వైస్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాసులు ఉన్నారు.

నెల్లూరు రూరల్లో..

ప్రజాశక్తి -గుడ్లూరు: రైతులు పంటలు మార్పిడి పాటించాలని తణధాన్యాలు సాగు చేయటానికి రైతులు ప్రణాళిక రూపొందించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. గుడ్లూరు మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం సోమవారం నిర్వహిం చారు. స్థానిక రైతులకి తణధాన్యాలు సాగుపై అవగాహన కల్పించారు రైతులుఉన్నావ్ వెంకటేశ్వర్లు రైతులు చెన్నారెడ్డి మహేష్ దామా వెంకటేశ్వర్లు మేకపోతులు రాఘవయ్య పువ్వాడి వేణుగోపాల్ గ్రామ సర్పంచ్ శంకర్ పాల్గొన్నారు.

ఉలవపాడులో..

50 కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కందుకూరు

స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం గుడ్లూరు మండలం, మోచర్ల పంచాయతీలోని తెట్టు ఎస్‌టి కాలనీకి చెందిన 50 కుటుంబాల వారు వైసిపికి రాజీనామా చేసి ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. ముందుగా పార్టీలో చేరిన వారందరికీ ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.సిఎం నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివద్ధికి చేస్తున్న కషి ప్రశంసనీయమన్నారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు చేస్తున్న అభివద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామన్నారు. కన్నెగంటి చిన్నబ్బాయి, చేవూరి చెంచయ్య,పొట్లూరి సుబ్బయ్య, మానికల శివకష్ణ కన్నెగంటి శ్రీనివాసులు, చలంచర్ల శివ, పొన్నాడి యానాది, పొన్నాడి రవణమ్మ కందుకూరి నరసమ్మ, కన్నెగంటి ఏడుకొండలు, గోచిపాతల ప్రసాదరావు, గోచిపాతల శ్రీహరి ఇతర కుటుంబాల వారు పార్టీలో చేరారు. పార్టీ నాయకులు మద్దసాని శ్రీనివాసులు, గొత్తుల వెంకటరావు, గోచిపాతల కోటేశ్వరరావు, మద్దసాని వెంకటేశ్వర్లు, జాలరామయ్య కన్నెగంటి చిన్నబ్బులు పెద్దబాబు షేక్, తలకాయల శేషయ్య, సుదర్శి నాగేశ్వరరావు, సురేష్, మద్దసాని సాయి ఉన్నారు.

టిడిపిలో చేరిన వారితో ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు

రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేయరూ..

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక 11వ డివిజన్ పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్ ప్రాంతం నివాస స్థలాలకు రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేయాలని సిపిఎం నగర కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ఆర్‌డిఓ కార్యాలయం అధికారులను కలిసిన సిపిఎం నగర కమిటీ సభ్యులు సమస్యను వివరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం చూపించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు ఆవుల పెంచలయ్య మాట్లాడుతూ సిటీ నియోజకవర్గ పరిధిలో సగానికి పైగా ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ పట్టాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నగర నియోజకవర్గ పరిధిలోని 11 డివిజన్ పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్ ప్రాంత ప్రజలు గత 35 సంవత్సరాల నుండి పట్టాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయమై గత నెల అక్టోబర్ 16వ తేదీన భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట ఆ ప్రాంత ప్రజలు భారీగా తరలి వచ్చి ధర్నా నిర్వహించి అనంతరం 400 మందికి పైగా లబ్ధిదారులతో ఆర్‌డిఓ కార్యాలయ అధికారులకు వినతిపత్రాలు అందజేశామన్నారు. అధికారులు కాలయాపన చేస్తున్నాం ాన్నారు. ఎన్‌టిఆర్ నగర్, వెంకటేశ్వరపురం, గాంధీగిరిజన కాలనీ, జనార్ధన్‌రెడ్డి కాలనీ, జాకీర్ హుస్సేన్ నగర్, కుసుమ హరిజనవాడ, రాయపు హరిజన వాడ, రంగనాయకులపేట,కపాడిపాలెం మన్సూర్ నగర్ ఈద్గా మిట్ట , కాలువ కట్టలపై నివసించే ప్రాంతాలు మొదలగు ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ పట్టాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.జీవో నెంబర్ 30 ప్రకారం పట్టణ ప్రాంతాలలో కూడా రిజిస్ట్రేషన్ పట్టాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం సవరణ చేయాలని డిమాండ్ చేశారు. శాఖ కార్యదర్శి గోతం మురళి, ఆదిలక్ష్మి అల్లంపాటి శ్రీనివాసుల రెడ్డి, స్థానిక నాయకులు శివకుమారి, మల్లికార్జున, బాబు,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

డ్రెయిన్ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- ఉలవపాడు :మండలంలోని కరేడు పంచాయతీలో 16 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సి.సి డ్రెన్ పనులకు సోమవారం ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు రాష్ట్రంలో అభివద్ధి, సంక్షేమం రెండింటిని పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. కరేడు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆదాము, పార్టీ నాయకులు పోలుబోయిన శ్రీను, బాలమురళి, రాంబాబు రమణ, వెంకట్రావు వెంకట్రామిరెడ్డి, రేగలగడ్డ తేజ, కన్నా ప్రసాద్, పామంజి రామదాసు పాల్గొన్నారు.

సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - నెల్లూరు సంక్షేమం :ఎస్‌టి విద్యార్థులకు సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె సుజాత తెలిపారు. ఈ మేరకు ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ శిక్షణకు అర్హులైన జిల్లాలోని ఎస్‌టి విద్యార్థులు అర్హులన్నారు. ఏదైనా రెగ్యులర్ డిగ్రీ పూర్తి చేసి ఉండాలన్నారు. ఆసక్తిగల విద్యార్థులు వారి విద్య, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు, పాన్ కార్డులతో పాటు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. వార్షిక ఆదాయం రూ. 8 లక్షల రూపాయలు లోపు ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 26వ తేదీ చివరి గడవుగా చెప్పారు. 30న స్క్రీనింగ్ పరీక్ష ఉంటుందని చెప్పారు.

విజయవంతంగా ఎన్ఎఫ్పిఇ మహాసభలు

ప్రజాశక్తి-కావలి : పోస్టల్ డిపార్ట్మెంట్కు సంబంధించిన అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం (ఎన్.ఎఫ్.పి.ఇ) (గ్రూప్ సి, పోస్ట్మెన్ అండ్ ఎం.టి.ఎస్. విభాగాలకు సంబంధించిన ద్వైవార్షిక మహాసభలు ఆదివారం క్లాత్ మర్చంట్ హాల్లో చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సర్కిల్ కార్యదర్శులు బి.శ్రీధర్ బాబు, కె.మురళీ, పి.వి. నారాయణ కావలి హెడ్పోస్ట్ ఆఫీసు వద్ద సదరు యూనియన్ పతాక ఆవిష్కరణతో ప్రారంభమై, అక్కడి నుంచి సుమారు 150మంది పోస్టల్ ఉద్యోగులతో కలిసి క్లాత్ మర్చంట్ హాల్ వరకు గొప్ప ర్యాలీ చేపట్టారు. ఈ తరువాత ముఖ్యఅతిథులు, విశ్రాంత సూపరింటెండెంట్ జి. శ్రీనివాస మూర్తి, పి.విశ్వనాధం లు యూనియన్ గొప్పతనం, చరిత్ర గూర్చి అద్భుతమైన ప్రసంగాలు చేశారు. నెల్లూరు డివిజన్కు సంబంధించిన ద్వైవార్షిక మహాసభలను బ్రాంచ్ అయిన కావలిలో జరగడం ఇదే మొదటి సారి అయినప్పటికీ నెల్లూరు నలుమూలల నుంచి సుమారు 250మంది ఉద్యోగులు ఈ సభలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. కార్యక్రమానంతరం నూతన కార్యవర్గాన్ని నెల్లూరు డివిజన్ గ్రూప్ సి అధ్యక్షులుగా సి.హెచ్.పాల్, కార్యదర్శిగా పి.రాజేష్, ట్రెజరర్గా జి.వి. రత్నం పోస్ట్మెన్ అండ్ ఎం.టి.ఎస్. విభాగ అధ్యక్షులుగా బి.పెంచలయ్య, కార్యదర్శిగా కె.సురేంద్ర, ట్రెజరర్గా వి.నరసింహులు అలాగే కావలి బ్రాంచ్ గ్రూప్ సి విభాగ అధ్యక్షులుగా బి.నీరజ, కార్యదర్శిగా జి.రంగబాబు, ట్రెజరర్గా షేక్ నజీర్ బాషా పోస్ట్మెన్ అండ్ ఎం.టి.ఎస్. విభాగ అధ్యక్షులుగా షేక్.ఎమ్.డి.అజీజ్, కార్యదర్శిగా షేక్.ఎండి.జాకీర్ హుస్సేన్, ట్రెజరర్గా కె. శిరీష ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కావలి హెడ్ పోస్ట్మాస్టర్ వి.అనిల్ బాబు, కావలి సిఐటియు నాయకులు పి.పెంచలయ్య, పోస్టల్ విశ్రాంత ఉద్యోగులు కె.జాన్, సి.హెచ్.రామారావు, షేక్.కాలేషా, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఎలకు పేస్కేల్ అమలు చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వీఆర్ఏలకు పేస్కేల్ అమలు చేయాలని, అర్హులకు వీఆర్ఓలుగా ప్రమోషన్లు కల్పించాలని వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నుపాటి లచ్చయ్య అన్నారు. సోమవారం రాష్ట్ర వీఆర్ఏల సంఘం పిలుపుమేరకు ఆత్మకూరు ఆర్డిఒ కార్యాలయం ఎదుట గ్రామ సహాయకులు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కార్యక్రమానికి సిఐటియు జిల్లా నాయకులు జి వి శివ ప్రసాద్, కొండమూరి హజరత్తయ్య, మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ వ్యవస్థలో సుమారు 19వేల 359 మంది గ్రామ రెవెన్యూ పనిచేస్తున్నారు. రెవెన్యూ శాఖలో సుదీర్ఘకాలం నుండి చాలా తక్కువ వేతనంతో పనిచేస్తున్నారు. రెవెన్యూ డిపార్ట్మెంట్లో దిగువస్థాయి పనిచేస్తే ప్రజలతో నిత్య సంబంధాలు కలిగి ఉన్నారన్నారు. డిపార్ట్మెంట్ ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రధాన పాత్ర పోషిస్తున్నారని, గ్రామంలో నివసిస్తూ అనునిత్యం ప్రజాసమస్యల పరిష్కారదిశలో ప్రజలకు అందుబాటులో గ్రామ సహాయకులు పార్టీటైం ఉద్యోగులు అయినా రాత్రి పగలు తేడా లేకుండా చేస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం వీఆర్ఏలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా వేతనం పెంచలేదని, వేతనం పెంచకపోగా డిఎను కూడా ఉపసంహరించిందని రికవరీ చేశారు. 2018లో నాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.6,500 నుండి రూ.10,500 వరకు వేతనం పెంచారని తెలిపారు. డిఎ రూ.300 ఇచ్చారని గత ప్రభుత్వం డిఎను కూడా ఉపసంహరించి రికవరీ చేశారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చాకైనా జీతాలు పెరుగుతాయని ప్రమోషన్లు ఆశలు చేస్తారని వీఆర్ఏలు ఆశిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వీఆర్ఏలకు పేస్కేల్ అమలు చేయాలని అర్హులకు వీఆర్ఓలుగా ప్రమోషన్లు ఇవ్వాలని, నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించాలని రెవెన్యూ శాఖలో ఖాళీగా ఉన్న వీఆర్ఓ, రికార్డ్ అసిస్టెంట్, అటెండర్, నైట్ వాచ్మెన్, పోస్టులను పూర్తిగా వీఆర్ఏలతో భర్తీ చేయాలని ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వరాదని, వారు ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. అనంతరం ఆర్డీఒ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నుపాటి లచ్చయ్య, జిల్లా కార్యదర్శి జి ఓబులేసు, జిల్లా కార్యదర్శి దుర్గయ్య, మండల అధ్యక్షులు సుదర్శన్, షేక్ అమీర్, ఫరీద్, రాజేష్, వీఆర్ఏలు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న వీఆర్ఏలు

కరెంటు లైన్ వేయాలని వినతి

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం ముసునూరు 16వ వార్డు వినాయక కాలనీ కి స్తంభాలు వేసి, కరెంటు లైన్ వేయాలని కోరుతూ సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో అక్కడ ప్రజలు ఆర్డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం ఆర్డిఒ ఎం.సన్నీ వంశీకృష్ణకి అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కావలి పట్టణంలో 16వ వార్డులో ఉన్న వినాయక కాలనీలో సుమారు 40 కుటుంబాల ప్రజలు నివాసం ఉంటున్నారని, వీరందరూ నిరుపేదలని, సుమారు పది సంవత్సరాల పైబడి ప్రజలు నివాసం ఉంటున్నప్పటికీ ఇంతవరకు స్తంభాలు వేసి కరెంటు లైన్ వెయ్యలేదన్నారు. కొంతమంది నివాసముంటున్న ప్రజలు చాలా దూరం నుండి కర్రలపై కరెంటు వైర్లు లాక్కొని వెలిగించుకుంటున్నారని వీరు ప్రతినెల కరెంటు బిల్లులు చెల్లిస్తున్నారని ప్రతి ఇంటికి కరెంటు వసతి కల్పించాలని అక్కడ ప్రజలు ఎన్నిసార్లు అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ ఇదిగో... అదిగో... అంటూ దాటవేత చేస్తూ కాలయాపన చేస్తున్నారన్నారు. చీకటిపడితే అక్కడ ప్రజలు వీధిలోకి తిరగలేని పరిస్థితి ఉందని విషపురుగులతో ప్రజలు భయాందోళనతో కాలం గడుపుతున్నారని కరెంటు లైన్ వేసి ప్రతి ఇంటికి కరెంటు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కర్రలపై వైర్లు లాగేందుకు పెద్ద వర్షం గాలి వచ్చినప్పుడు వైర్లు కిందపడి ప్రమాదం జరిగే పరిస్థితులు కూడా ఉన్నాయని దాని అధికారులు గమనించకుండా కాలయాపన మంచిది కాదన్నారు. ఆర్డిఒ ఈరోజు కరెంటు లైన్ వేసేందుకు కృషి చేస్తానని హామీనివ్వాలని దాని ప్రకారం కరెంటు లైన్ వేయించాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో కాలనీ ప్రజలందరినీ కదలించి ఆందోళన చేస్తామని తెలిపారు. సిపిఎం నాయకులు వై.కృష్ణమోహన్, సిఐటియు పట్టణ అధ్యక్షులు బి.తిరుపాలు, వై.మధు, స్థానిక నాయకులు ఎం.కొండయ్య, ఎస్కే షబీర్, ఎస్కే అస్లత్, స్థానికులు పాల్గొన్నారు.

ఆర్డిఒకు వినతిపత్రం అందజేస్తున్న వినాయకకాలనీ వాసులు

జాబ్మేళాను సద్వినియోగం చేసుకోండి..

- ఎంఎస్ఆర్ డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ రాజ్ కుమార్ చౌదరి

ప్రజాశక్తి-కావలి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 9 గంటలకు కావలి పట్టణంలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో జరిగే జాబ్మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్కుమార్ చౌదరి నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాలో 16 కంపెనీలు పాల్గొంటున్నాయని, 830 మందికి ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. 10వ తరగతి, ఐటిఐ, ఇంటర్మీడియేట్, ఏదైనా డిగ్రీ, డిప్లొమా, బి.టెక్, బి.ఫార్మసీ, పీజీ ఇలా అన్ని అర్హతలకు సంబంధించిన ఉద్యోగాలు ఈ జాబ్మేళాలో ఉన్నాయని తెలిపారు. 18సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులని తెలిపారు. అభ్యర్థి విద్యార్హతలు, అనుభవాన్ని బట్టి నెలకు కనిష్ఠం రూ.12,000 నుండి గరిష్ఠంగా రూ.25,000 వరకు జీతం లభిస్తుందన్నారు. కొన్ని కంపెనీలలో ఉచిత భోజనం, వసతి సౌకర్యం కూడా ఉందన్నారు. కంపెనీ లొకేషన్ను బట్టి పని చేయవలసి ఉంటుందని, నెల్లూరు, నాయుడుపేట, ముత్తుకూరు సెజ్, శ్రీ సిటీ సెజ్, హైదరాబాద్, బెంగళూరు పరిసర ప్రాంతాల్లో ఉద్యోగం చేయాల్సి ఉంటుందన్నారు. కావలి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వాహనాల విడుదల దారుణం

ప్రజాశక్తి-కావలి : రుద్రకోటలో గ్రావెల్ తవ్వుతున్న వాహనాలను పట్టుకొని, పోలీసులకు అప్పగిస్తే విడుదల చేయడం అన్యాయమని దళిత సంఘర్షణ జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. సోమవారం గ్రీవెన్స్డే సందర్భంగా గ్రామంలోని దళితవాడ గ్రామ పెద్దలతో ఆర్డిఒను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆర్డిఒ ఎం.సన్నీ వంశీకృష్ణ ఈ విషయంపై తనకు ఏమీ తెలియదని తెలిపారు. నేల మీద కూర్చొని నిరసన తెలియజేయగా, ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించి కలెక్టర్కు రిపోర్టు పంపిస్తానని హామీనిచ్చారని, ఆ వాహనాన్ని తీసుకొచ్చి మైనింగ్ వారికి అప్పగిస్తామని ఆర్డిఒ చెప్పారని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. 21వ తేదీన రుద్రకోట గ్రామంలో 350 ఎకరాల సిజెఎఫ్ఎస్ ల్యాండ్లో గ్రావెల్ తవ్వుతున్న కావలి పాతూరుకు చెందిన వ్యక్తి రెండు టక్కులు, ఒక జెసిబి అర్ధరాత్రి గ్రావెల్ తవ్వుతున్న విషయాన్ని గ్రామ దళితులు అడ్డగించి పోలీసు అధికారులకు, రెవెన్యూ అధికారులకు తెలియజేశారు. ఆ వాహనాలను గవర్నమెంట్కు హ్యాండ్ ఓవర్ చేశారు. రెండు రోజులకే వాటిని విడుదల చేయడం అన్యాయమని తెలిపారు. వందల ఎకరాల భూముల్లో రుద్రకోట గ్రామంను శ్మశానంగా తయారు చేశారని తెలిపారు. ఆఖరికి దేవస్థాన భూముల్లో కూడా లోడి పడవేశారని తెలిపారు. బ్రోకర్లను పెట్టుకొని గ్రామంలో కావలికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారులతో జతకట్టి ట్రక్కులు, జెసిబిలు పెట్టి, సిజెఎఫ్ఎస్ ల్యాండ్లో గ్రావెల్ తవ్వుతూ అమ్ముకొంటూ రూ.కోట్లు గడిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ముక్కు గోపాల్, ముక్కు శ్రీనివాసులు, లక్ష్మయ్య, వాసు, నరసింహ రావు, శ్రీనయ్య, జెడ్డా వాసు అనేకమంది పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-కావలి : జవహర్ భారతి డిగ్రీ కళాశాలకు చెందిన రెండు ఎన్.ఎస్.ఎస్. యూనిట్ల ఆధ్వర్యంలో జరుగుతున్న స్పెషల్ క్యాంపులో భాగంగా ఆరవ రోజు కావలి శివారులోని పెంకుల ఫ్యాక్టరీ వద్ద గిరిజన కాలనీలో, కావలి చెరువు దగ్గరలోని ఎస్టి కాలనీలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి డాక్టర్ వెంకటేశ్వర బాబు, డాక్టర్ మహేష్, డాక్టర్ మోహన్, డాక్టర్ మేఘనాథ్ చౌదరి వైద్యులు విచ్చేసి కాలనీవాసులకు కంటి, పంటి, మధుమేహం, రక్తపోటు, ఇంకా ఇతరత్రా సాధారణ జబ్బులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి అక్కడికక్కడే ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ ఫర్ సోషల్ వర్క్ అండ్ కల్చర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతిఒక్కరూ వారి వారి ఆరోగ్యంపై శ్రద్ధాసక్తులు, జాగ్రత్తలు కలిగి ఉండాలని తెలియజేశారు. ఇంకా చేతులను ఎప్పటికప్పుడు సబ్బుతో పరిశుభ్రపరచు కోవడం, పెరిగిన చేతి గోళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించుకోవడం, సురక్షితమైన తాగునీరును సేవించడం మొదలు జాగ్రత్తలు వహించిన యెడల అనారోగ్యం బారిన పడకుండా ఉంటామని హితవు పలికారు. మధ్యాహ్నం జరిగిన సదస్సులో మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలు గురించి కావలి ఒకటవ పట్టణ ఎస్ఐ ఎస్.కె.జమాల్, రెండవ పట్టణ ఎస్ఐ ఎస్.కె. గౌస్భాషా కాలనీలలో నివాసం ఉండే యువతీ యువకులకు, జాతీయ సేవా పథకం వాలంటీర్లకు తగు ఉదాహరణలతో, విశ్లేషణలతో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు పి.నాగేశ్వరరావు, ఎస్.కె. అయూబ్ అహ్మద్ నిర్వహణలో జరిగింది. కార్యక్రమంలో జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు, స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్.మాల్యాద్రి, రిటైర్డ్ అధ్యాపకులు ఎం.వెంకటేశ్వర్లు, పి.భాస్కరరావు, అధ్యాపకులు డాక్టర్ సి.హెచ్. సుబ్బరాయుడు, డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి, టీ.వీ. రమణ, జాతీయ సేవా పథకం వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొని జయప్రదం చేశారు.

నేడు ఎంఎల్ఎల పర్యటన

ప్రజాశక్తి జలదంకి

జలదంకి మండలంలో కావలి ఎంఎల్ఎ దగ్గుమాటి కృష్ణారెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్లు మంగళవారం పర్యటించనున్నట్లు మండల టిడిపి కన్వీనర్ మునగాల తిరుమలరెడ్డి ప్రకటనలో తెలిపారు. చిన్నక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అవుట్ ఫ్లో వద్ద నుంచి జలదంకి కావలి మండలాల రైతాంగానికి అవసరమైన సాగునీటిని విడుదల చేస్తారన్నారు. అనంతరం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాలకు మండలంలోని కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు అభిమానులు సంబంధిత శాఖల అధికారులు రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

'రైతన్న మీకోసం' కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-వరికుంటపాడు

రైతుల సంక్షేమం కోసం అను నిత్యం కూటమి ప్రభుత్వం పాటుపడుతుందని రైతులు రాజులు చేసేందుకు ఐదు అంచెల విధానాలను అమలు చేస్తున్నామని టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన రావు తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన వరికుంటపాడులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పిటిసి రాపూరి నాగేంద్ర, సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి, క్లస్టర్ ఇన్ఛార్జ్ పోక మహేష్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, మండల తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు పొద మాధవరావు, సొసైటీ డైరెక్టర్ మానం కొండలరావు, మేడిద వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఆంధ్రా బాలగురువారెడ్డి, జనసేన అధ్యక్షులు పఠాన్ రసూల్, కొత్తులూరి మహాదేవ, ఆవుల అరుణమ్మ, లింగం మాలకొండయ్య, ఎల్లారెడ్డి, చంచల బొజ్జయ్య, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ కేశవులు, మానం నిఖిల్, తదితరులున్నారు.


కరపత్రాలందజేస్తున్న టిడిపి నేతలు

మహాసభల జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ముత్తుకూరు

నెల్లూరు జిల్లా కేంద్రంగా 28వ తేదీన నిర్వహిస్తున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 47వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెన్ను నరేంద్ర విద్యార్థులకు పిలుపునిచ్చారు. సోమవారం ముత్తుకూరు మండల కేంద్రంలో జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి ఆయన నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెన్ను నరేంద్ర మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యలపై విద్యార్థులను కలుపుకొని పోరాటాలు చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటాలు నిర్వహించడమే ఎస్ఎఫ్ఐ ప్రధాన లక్ష్యమని జిల్లా కార్యదర్శి పేర్కొన్నారు. అన్నమయ్య సర్కిల్ ప్రాంతంలో యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ 47వ జిల్లా మహాసభలు జరుగుతాయని తెలిపారు. జిల్లా మహాసభల్లో విద్యారంగ సమస్యలు పరిష్కరించేందుకు సమగ్రమైన ప్రణాళిక రూపొందించుకునేందుకు వేదిక అవుతుందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల్లో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ముత్తుకూరు మండలం ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ 16మందితో ఏర్పాటు చేశారు. అధ్యక్ష, కార్యదర్శులుగా పి.జోష్, పి.వేణు ఎన్నికయ్యారు. పవన్, సుభాష్, లింగేశ్, గణేష్, కార్తీక్, వెంకటేష్, కరుణ్ కుమార్, సతీష్, మహేష్, బాలాజీ, సుమంత్ కమిటీ సభ్యులుగా నియమించారు. నూతన కమిటీ కార్యవర్గం మాట్లాడింది. విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

26న సిఐటియు నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి-ముత్తుకూరు

నెల్లూరు జిల్లా కేంద్రంగా రైతులు, కార్మికులకు సంబంధించిన 17 డిమాండ్లపై 26వ తేదీన పెద్దఎత్తున నిరసనలు, ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా సిఐటియు కార్యదర్శి గడ్డం అంకయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడారు. అన్ని గ్రామీణ ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా - ట్రేడ్ యూనియన్ల పిలుపుమేరకు దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా నిరసనలు, ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గాంధీబొమ్మ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం వ్యవసాయ కార్మిక వృత్తి సామాజిక సంఘాల ట్రేడ్ యూనియన్ల జాయింట్ కమిటీలు నేతృత్వం వహిస్తాయన్నారు. కార్మికులు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రూ.50వేలు దాతృత్వం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర రెడ్డి ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో మరణించిన వారి కర్మకాండల నిమిత్తం రూ.50వేలను పట్టణంలోని 5 వార్డుల పరిధిలో ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున రూ. 50వేలు అందజేశారు. మృతి చెందిన వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు రూ.10వేల నగదును అందజేశారు. లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈనాడు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎందరో మాలాంటి పేదవారి ఆకలిని తీరుస్తూ బస్టాండ్, నెల్లూరు పాలెం, హాస్పిటల్ ఎదురుగా మంచినీరు మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఎంతోమంది దాహార్తిని తీరుస్తూ ఈనాడు మా కుటుంబ సభ్యులు మరణిస్తే మాకు రూ.10వేలు దాతృత్వం చేసిన నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

చెక్కును అందజేస్తున్న దృశ్యం

పామూరుపల్లిలో 'విపిఆర్ నేత్ర'

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని పామూరుపల్లి కృష్ణంరాజుపల్లి గ్రామపంచాయతీలో సోమవారం విపిఆర్ మొబైల్ నేత్రను టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదనరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవలో మరో ముందడుగు వేస్తూ విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేతుల మీదగా మండలంలోని రామాపురంలో విపిఆర్ నేత్రను ప్రారంభించారని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో 20పంచాయతీల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేద ప్రజల కంటి చూపు సమస్యలను అక్కడకక్కడే పరిష్కారం చూపుతూ అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నారన్నారు. విపిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహోన్నతమైన కార్యక్రమానికి విపిఆర్ దంపతులు శ్రీకారం చుట్టారని తెలిపారు. సోమవారం సుమారుగా 200మందికి వైద్య పరీక్షలు నిర్వహించారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో విపిఆర్ నేత్ర ఇన్ఛార్జి ఎస్.శంకర్ కంటి వైద్య నిపుణులు విజయ్, ప్రసాద్, పామూరుపల్లి సర్పంచ్ తెల్లగొర్ల సుశీల, టిడిపి గ్రామ అధ్యక్షులు తెల్లగొర్ల వెంకటయ్య, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి మాదినేని వెంగళరావు, బూత్ ఇన్ఛార్జ్లు చంద్ర నరసయ్య, నక్కల నాగార్జున, టిడిపి నాయకులు దానెంకుల నాగేంద్ర, నక్కల నాగేశ్వరరావు, చంద్ర పెద్ద వెంకటేశ్వర్లు, చంద్ర కిరణ్, వి పి ఆర్ నేత్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పామూరుపల్లిలో వైద్యం చేస్తున్న 'విపిఆర్ నేత్ర' సిబ్బంది

'పది' విద్యార్థులకు చేయూత

ప్రజాశక్తి-మర్రిపాడు

రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనల మేరకు బ్రాహ్మణపల్లి గ్రామ నివాసి బిజీవేముల సురేంద్రనాథ్ రెడ్డి మండలంలోని 12 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 350మంది పదవ తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల ఫీజులను తన సొంత నిధుల ద్వారా చెల్లించేందుకు ముందుకు వచ్చారు. మండలంలోని పదవ తరగతి విద్యార్థులెవ్వరూ పరీక్షల ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని తెలియజేశారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పరీక్షా ఫీజుల మొత్తంను నవంబర్ 26 మధ్యాహ్నం 3 గంటలకు మండల పరిషత్ కార్యాలయం వద్ద అందజేయనున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం ద్వారా మండలంలోని విద్యార్థులకు ఆర్థికంగా ఎంతో ఉపశమనం లభించనుందని, అలాగే విద్యాభివృద్ధికి ఆయన సేవలు ప్రశంసనీయమని విద్యావర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

విద్యుత్ డిఇని సన్మానిస్తున్న సన్నిహితులు

విద్యుత్ శాఖ డిఇకి సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

విద్యుత్ శాఖ డిఇగా కొణిదెల సుధీర్ చౌదరిని స్థానిక సన్నిహితులు స్నేహితులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన డిఇనీ సన్నిహితులు స్నేహితులు కలిసి శాలువా పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉదయగిరి ప్రాంత రైతుల సమస్యలను ప్రస్తావించి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. దానికి సానుకూలంగా స్పందించిన డిఇ వారి సమస్యలను పరిష్కారం చేస్తామని అందరికీ ఇక్కడ అందుబాటులో ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్, గాజులపల్లి రామిరెడ్డి, షేక్ జాఫర్ అహ్మద్, షేక్ షంషీర్, ఎంఎ షావుకారు, సలీం, గడ్డం రాజా పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రతి రైతును అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆదేశాల మేరకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో సోమవారం టిడిపి పట్టణ నాయకుల ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు ముస్తాపురం, 2వ వార్డు వెంకట్రావుపల్లి గ్రామాలలో అన్నదాత సుఖీభవ ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రతి రైతును అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రతిగడపకు చేరుకుని రైతులకు కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ, అన్నదాత సుఖీభవ రెండో విడత ప్రయోజనాల గురించి టిడిపి నాయకులు రైతులకు వివరించి, రైతుల నీటిపారుదల విషయంపై, ఎరువుల వాడకంపై, వ్యవసాయ పరికరాలపై అలాగే రెండో విడత అన్నదాత సుఖీభవ రైతులకు బ్యాంక్ అకౌంట్లో నగదు పడిందో లేదో.. రైతుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి తోడేటి వెంకటయ్య, కౌన్సిలర్లు సురా భాస్కర్రెడ్డి, కొప్పోలు రమాదేవి, మహబూబ్ బాషా, శివకోటారెడ్డి, ఎం.రాజశేఖర్, పడమేకల పెంచలయ్య, టిడిపి నాయకులు, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కొప్పాలు చిన్నపరెడ్డి, సాగర్ తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి

నాణ్యమైన విద్యనందించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని మండల విద్యాశాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆర్లపడియ మెయిన్ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన, పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలు వారి తరగతిస్థాయికి తగ్గట్టుగా ఉన్నవని ప్రధానోపాధ్యారాలు అమరావతిని అభినందించారు. అనంతరం విద్యార్థుల అసెస్మెంట్ బుక్లెట్స్, హోలిస్టిక్ కార్డ్సును పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు అప్డేటెడ్గా ఉంచాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనంను పరిశీలిస్తూ విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావించి ప్రతిరోజు రుచి శుచి కరంగా మెనూ ప్రకారము భోజనం తయారు చేయాలని నిర్వహకులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అమరావతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఇఒ వెంకటేశ్వర్లు

29, 30 తేదీల్లో ఉపాధ్యాయుల ఆటల పోటీలు

ప్రజాశక్తి-కావలి

కావలి మండల స్థాయి పాఠశాలల ఉపాధ్యాయుల ఆటలపోటీలు 29, 30 తేదీలలో జరుగుతాయని కావలి ఎంఇఒలు బి.గోవిందయ్య, ఎం.వెంకటసుబ్బయ్య, కావలి డివిజన్ కోఆర్డినేటర్ పి చిరంజీవి (పి.డి) ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా పురుష టీచర్లకు క్రికెట్, మహిళా టీచర్లకు త్రోబాల్ పోటీలు నిర్వహిస్తారు. ఇదే విధంగా డిసెంబర్ 13,1 4 తేదీలలో డివిజన్ స్థాయి, 21, 22 తేదీలలో జిల్లా స్థాయిలో, జనవరి 2, 3, 4,తేదీల్లో రాష్ట్రస్థాయిలోఉపాధ్యాయుల క్రీడా పోటీలు జరుగుతాయని వారు తెలిపారు. కనుక ఉపాధ్యాయులు పైతెలిపిన తేదీలలో ఆటల పోటీలలో పాల్గొని, కార్యక్రమాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు తెలియజేశారు.

గట్టుపల్లి పిహెచ్సికి సుస్తి..

- పరిహాసం చేస్తున్న పారిశుధ్యం
- ఆసుపత్రంటే హడలుతున్న రోగులు

ప్రజాశక్తి-జలదంకి

ఆస్పత్రికే రోగం చేస్తే తమ రోగాలు ఎవరు నయం చేస్తారంటూ ప్రజలు ఆవేదన చెందుతున్న వైనం మండలంలోని గట్టుపల్లి పిహెచ్సిలో నెలకొంది. ఆస్పత్రి ఆవరణ అంత కలుపు మొక్కలు కంపచెట్లు పెంపకానికి కేంద్రంగా మారిందని స్థానికులు అంటున్నారు. ఆవరణమంతా అపరిశుభ్రంగా తయారై దుర్గంధం వెదజల్లుతూ పారిశుధ్యం పరిహాసం చేస్తుంది. దాంతో క్రిమీ కీటకాలు విష పురుగులు పాముల సంచారానికి నిలయంగా పిహెచ్సి తయారైందని అంటున్నారు. రోగ నివారణ కోసం అక్కడికి వెళ్తే మరో అంతు బట్టని రోగాన్ని కొని తెచ్చుకోవాల్సి వస్తుందని భయభ్రాంతులకు లోనవుతున్నారు. పిహెచ్సిలోనే పారిశుధ్య సమస్య తాండవిస్తుంటే రోగాలు ఎలా నయమవుతాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కలుపు మొక్కలు చెత్తకుప్పలు తొలగించకపోవడం వల్ల దోమల వ్యాప్తి అధికమై రోగాలకు పిహెచ్సి కేంద్రంగా మారిందని ప్రజలు అంటున్నారు. దానికి తోడు పిహెచ్సిలో సేవలు సైతం అంతంత మాత్రమేనని పెదవి విరుస్తున్నారు. జ్వరానికి మందు తప్ప జలుబు దగ్గులకు టానిక్కులు, యాంటీబయాటిక్ ఇంజక్షన్లు లేవంటూ సిబ్బంది నుండి సమాధానం వ్యక్తం అవుతుందని ప్రజలు మండిపడుతున్నారు. ప్రభుత్వం మారిన ఇక్కడి పిహెచ్సి పనితీరు మారలేదని ప్రజలు అంటున్నారు. ప్రజాధనాన్ని వేలకు వెలుగా జీతాలు తీసుకుంటూ సిబ్బంది నామమాత్రంగా విధులకు హాజరవ్వడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

పిహెచ్సి భవనం చుట్టు పెరిగిన కలుపు మొక్కలు

ఇక్కడ పనిచేసే డాక్టర్లు ప్రయివేట్ క్లినిక్ లకిచ్చిన ప్రాధాన్యత పిహెచ్సికి ఇవ్వడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. డాక్టర్లు పిహెచ్సిలో ఎప్పుడు ఉంటారో ఉండరో అనే సందిగ్ధత నెలకొందని ప్రజలు అంటున్నారు. దాంతో తాము ప్రయివేట్ వైద్యం ఆశ్రయించి ఆర్థికంగా కుంగిపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఈ ఆస్పత్రి తీరును ఆసరాగా తీసుకున్న ఆర్ఎంపి పిఎంపి వైద్యులు అందిన కాడికి దోచుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. విష జ్వరాల వల్ల ఆర్ఎంపి వైద్యుల వైద్యం వికటించి పలువురు నెల్లూరు, చెన్నై ఆస్పత్రులలో వైద్యం చేయించుకుంటున్నట్లు ప్రచారం ఉంది. ఈ పిహెచ్సి పరిధిలో గట్టుపల్లి గ్రామంతోపాటు, కర్కోలు వారి పాలెం, గోపన్నపాలెం, గడ్డంవారిపాలెం, అన్నవరం, దాసరి అగ్రహారం, తిమ్మసముద్రం, ఎస్ఆర్పురం కంద్రిక, కేశవరం, చోడవరం, రామవరపాడు, చింతలపాలెం గ్రామాలున్నాయి. మొన్నటి మోన్థా తుపాన్ వర్షాలప్పటి నుండి మండలంలో జ్వరాలు ప్రబలాయి. అడపాదడప చినుకులు పడుతూ చలి తీవ్రత పెరగడంతో జ్వర పీడితుల సంఖ్య గణనీయంగా పెరిగింది. పిహెచ్సిలో సరైన వైద్యం, సదుపాయాలు లేవంటున్నారు. తాగేందుకు గుక్కెడు నీరు కూడా దొరకదంటున్నారు. సదుపాయాల సంగతి అలా ఉంచితే వైద్య సేవలు కూడా నామమాత్రమే నంటున్నారు. దాంతో రోగ పీడితులంతా ఆర్ఎంపిపి ఎంపిల వైద్యానికే పరిమితమయ్యారు. పల్లె వైద్యం పేరిట ప్రభుత్వ నిర్వహిస్తున్న 104 కార్యక్రమానికి డాక్టర్ సక్రమంగ హాజరు కావడం లేదంటున్నారు. 104 సిబ్బంది అందించే వైద్యసేవలు సత్ఫలితాలను ఇవ్వడంలేదని పేర్కొంటున్నారు. దాంతో ప్రజలు ప్రయివేటు వైద్యాన్ని ఆశ్రయించాల్సి వస్తుంది. ఈ పిహెచ్సి దుస్థితిని చూసిన ప్రజలు ప్రైవేటు వైద్యానికి పరుగులు పెడుతున్నారు. జ్వర గణాంకాల రికార్డుల్లో జ్వర పీడితుల సంఖ్య నమోదు కావడం లేదు. ఈ నివేదికలను పైఅధికారులకు పంపి ఈ ప్రాంతంలో జ్వరాలు లేవంటూ కొట్టిపారేస్తున్నారు. ప్రభుత్వలు పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పేందుకు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ బృహత్తరమైన కార్యక్రమల్లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులే పాల్గొంటున్నారు. పల్లెల్లోని సందు గొందుల నుండి పట్టణాల్లోని పురవీధుల్లో చెత్తాచెదారాలను తొలగిస్తూ పరిశుభ్రమైన, ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులైన స్పందించి ప్రజాప్రయోజనాల కోసం ఆస్పత్రి వాతావరణాన్ని సిబ్బంది పనితీరును సరిదిద్దాలని ప్రజలు కోరుకుంటున్నారు.

శిథిలావస్థలో ఉన్న భవనం

CHANGE OF NAME

I, OBULESU YEDDULA (Old name) R/o Door No:24-3-286, Muncipal Commissioner Bungalow, Darga mitta, SPSR Nellore Dist, AP.here by declare that I have Changed My Name as

OBULESH NANDAN YEDDULA
(New Name)
S/o. NAMMAIAH YEDDULA

క్రీడా దుస్తుల బహూకరణ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: నరసాపురంలోని ఎం.వి.ఆర్.ఆర్. ఉన్నత పాఠశాలలో శని వారం సేవాభావం, గురుభక్తి స్ఫూర్తి కలగలిపిన ఉదాత్త కార్యక్రమం జరిగింది. 2014-15 విద్యా సంవత్సరంలో ఈదూరు పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యా ర్థులు, తమకు హిందీ బోధించిన మారుతీదేవి జ్ఞాపకార్థం రూ.13,500 విలువైన 30 క్రీడాదుస్తులను పాఠశాలకు బహూకరించారు. విద్యార్థుల నైతిక బాధ్యతను ప్రతిబింబించే ఈ కార్యక్రమం స్థానికంగా విశేషంగా ప్రశంసలు అందు కుంది. క్రీడా దుస్తులను అందజేసిన అనం తరం ప్రధానోపా ధ్యాయులు పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ గురువులను మరవని విద్యార్థుల విలువలు సమాజానికి దిక్సూచిలాంటివని అన్నారు. పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు ముందుకు రావడం అభినందని యమన్నారు. కార్యక్రమంలో 2014-15 బ్యాచ్‌కు చెందిన సి.హెచ్. గిరీష్, కె.సా యికుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ ముజీర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రామిరెడ్డి త్వరగా కోలుకోవాలి

ప్రజాశక్తి-బిట్రగుంట: కావలి మాజీ ఎంఎల్‌ఎ, కావలి నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అనారోగ్య కారణంతో శస్త్రచికిత్స చేసుకుంటున్నాడని, ఆయన త్వరగా కోలుకొని ప్రజలకు సేవలు అందిం చాలని వైసిపి నాయకులు కోరు తున్నారు. ఈ మేరకు మంగళవారం ఉదయం 9 గంటలకు బోగోలు బజారు సెంటర్లోని శ్రీ విజయ గణపతి ఆలయంలో బోగోలు మండల వైసిపి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ప్రకటనలో తెలిపారు.

ఆదరణ కేంద్రంలో అన్నం వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట: బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బర్నాల్ పుట్టి నరోజు సందర్భంగా సోమవారం బోగోలు మండలం ముంగమూరు రోడ్డు జాతీయ రహదారి పక్కన ఉన్న భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రానికి బిర్యాని ప్యాకెట్లను, పం డ్లను అందజేశారు. కార్యక్రమంలో బిఎంఆర్ యువసేన అధ్యక్షుడు షమీవుల, డబీరు శ్రీధర్ రావు, బిట్రా రమేష్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న దృశ్యం

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

ప్రజాశక్తి-కలిగిరి :బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌ ను పూర్తిస్థాయిలో రద్దు చేయాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ యూని యన్ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నా మన్నారు. కార్యక్ర మంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ యూని యన్ మండల కార్యదర్శి జి నాగ రాజు నాగేశ్వరరావు ప్రసాదు రమణయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న డైరెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి-నెల్లూరు: విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం సోమ వారం డయల్ యువర్ ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి కార్యక్రమానికి జిల్లానుండి 9 వినతులు అందినట్లు ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. తిరుపతిలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ సిఎండి కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమం ద్వా రా జిల్లా వినియోగదారులు విద్యుత్ సమస్యలను సిఎండి దష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు, విద్యుత్ లైన్ మార్పు, కాలిపోయిన/ చోరీకి గురైన ట్రాన్స్ ఫార్మర్ల మార్పు, లో-ఓల్టేజ్ సమస్య, ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు, ఇనుప విద్యుత్ స్తంభాల మార్పు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తదితర సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొచ్చా రన్నారు. ఈ అంశాలపై వారికి సిఎండి శివ శంకర్ లోతేటి సమాధానమిస్తూ వినియోగ దారుల సమస్యలను సత్వరం పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా నుంచి 9 వినతులు వున్నాయని వివరిం చారు. దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను తమ దష్టికి తీసుకువస్తే, సాధ్యాసాధ్యాలను పరిశీలించి, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 9133331912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దష్టికి తీసుకు రావచ్చని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంస్థ డైరెక్టర్(ప్రాజెక్ట్ , ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ , హెచ్ఆర్డి) కె. గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్‌ఎసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు పి. హెచ్. జానకి రామ్, జె. రమణ దేవి, ఎన్. శోభావాలెంటీనా, కె. ఆదిశేషయ్య, యం. మురళీకుమార్, యం, ఉమాపతి, పి. సురేంద్ర నాయుడు, జనరల్ మేనేజర్లు కష్టారెడ్డి, రామచంద్ర రావు, చక్రపాణి, సురేంద్ర రావు, భాస్కర్ రెడ్డి, విజయన్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని బలవన్మరణంపై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు: మర్రిపాడు మండలం, కృష్ణాపురంలోని ప్రతిష్ఠాత్మక పి.యం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో ఇటీవల జరిగిన విద్యార్థిని బలవన్మరణం ఘటన జిల్లా విద్యావ్యవస్థపై చీకటి నీడను కప్పింది. ఈ హదయ విదారక ఘటనపై ఆంధ్రప్రదేశ్ తల్లిదండ్రుల సంఘం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, సోమవారం కలెక్టర్‌ను కలిసి, విద్యార్థులకు భద్రత, మానసిక భరోసా కల్పించాలని, ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి కోరుతూ వినతి పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శిఖరం నరహరి మాట్లాడుతూ " విద్యార్థిని మతదేహం పాఠశాలలో ఉన్నప్పుడే, మిగిలిన విద్యార్థులు భయం గుప్పెట్లో వణికిపోతున్నప్పటికీ, ప్రిన్సిపాల్ ఇతర అధ్యాపకులు కర్కశ హదయంతో 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు పరీక్షలను యథావిధిగా నిర్వహించడం అత్యంత అమానవీయం!అన్నారు. ఎన్‌సిపిఆర్ ఉత్తర్వుల మేరకు మేరకు ఉన్న కౌన్సిలర్ ని ఉన్నఫలంగా తొలగించడం ఎన్ సి పి ఆర్ జిల్లా ఉన్నతాధికారులకు పాఠశాల పరిస్థితు లపై జవహర్ విద్యాలయ కౌన్సిలర్ ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడం శోచనీయ మన్నారు.ఈ అమానవీయ వైఖరిపై విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని పిఎపిఏ డిమాండ్ చేసింది. దీనిపై స్పందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ జవహర్ నవోదయ విద్యాలయాన్ని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి సందర్శించి, వినతి పత్రంలోని అంశాలపై విచారణ జరపాలని ఆదేశిం చారు. అంతేకాకుండా, చట్ట విరుద్ధంగా అక్రమ హాస్టల్ నిర్వహణ, రోజు దీర్ఘకాల తరగతులు నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలు, కళాశాలలను సందర్శించి, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులకు భిన్నంగా వ్యవహరిస్తున్న యా జమా న్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఏపి జిల్లా కార్యదర్శి ఉడుత రాజశేఖర్ యాదవ్ ,రాష్ట్ర ట్రెజరర్ దాసరి కమలాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదిత్య సాయి, పి. లీలా మోహన్, తదితర విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆలయ చైర్‌పర్సన్‌గా మన్నెం నీలిమ

ఎంఎల్‌ఎ సో మిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :గ్రామంలో వెలసియున్న శ్రీ ప్రసన్న కామాక్షిదేవి సమేత ఖరేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ గా మన్నెం నీలిమ ఎన్నికయ్యారు. చైర్ పర్సన్ గా ఎన్నికైన నీలిమను సోమవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమో హనరె డ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చంద్ర మోహన్ రెడ్డి మాట్లాడుతూ నీలిమ గతంలో తోటపల్లి గూడూరు గ్రామ సర్పంచ్ గా పంచాయతీని ఎంతో అభి వృద్ధి చేశారని తెలిపారు. ఖరేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. నీలిమ భవిష్యత్తులో మరెన్నో అత్యున్న త పదవులను అలంకరించ చాలని చంద్రమోహన్ రెడ్డి ఆ కాంక్షించారు. తనకు ఆలయ చైర్మన్ అవకాశం కల్పించి న ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డికి, సహకరించిన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్రలకు, టీడీపీ నాయ కులకు నీలిమ కతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా నీలిమ చంద్రమోహన్ రెడ్డికి పూలబొకే అం దించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షులు కొణతం. ర ఘుబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మన్నెం. మధు సూదన్ గౌడ్, మన్నెం జితేంద్ర గౌడ్, సూళ్లూరుపేట సుధీర్, మధు, బాబు, టీడీపీ నాయకులు, కా ర్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రైతన్న సేవలో ఎంఎల్‌ఎ కాకర్ల

ప్రజాశక్తి-వింజమూరు మండల పరిధిలోని చంద్రబడియా గ్రామంలో రైతన్న సేవలో కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం రైతులు అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. అన్నదాత సుఖీ భవ అంజన రైతులతో కలిసి మాట్లాడారు. ఈ పథకంతో రైతు కలలో ఆనందం వ్యక్తం చేస్తున్నారని గ్రామంలోని చిన్నచిన్న సమస్యలను వాటిని వెంటనే పరిష్కరించాలని ఎంఎల్‌ఎ అధికారంలో కోరారు. అన్నదాత సుఖీభవ -2 విడుదలగా ప్రతి రైతు ఖాతాలో రూ.14 వేలు జమ చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.2వేలతో ద్వారా రూ.4వేలు అందించగా రాష్ట్ర ప్రభుత్వం రెండు విడతలుగా రూ.10వేలను అందించిందని తెలిపారు. మరో విడతలో రూ.6వేలను రైతులకు అందించడం జరుగుతుందన్నారు. సబ్సిడీ ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవసాయ పనిముట్లను అందిస్తున్నామన్నారు. నియోజకవర్గం లోని 12 సొసైటీల ద్వారా రైతులకు రూ.270లకే యూరియా బస్తాలు అందిస్తామని తెలిపారు. ఎక్కడ యూరియా కొడతలేదని ఇది కేవలం ప్రతిపక్ష నాయకుల సృష్టి అని స్పష్టం చేశారు. తుపాను ప్రభావంతో 149 చెరువులలో నీరు చేరిందని రైతు పంటలు సాగులను ఈ నీటి వలన సాగు చేసుకుంటున్నారని తెలియ జేశారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందన్నారు. దానికి ముందు గ్రామస్తులు అందరూ కలిసి ఎంఎల్‌ఎ దంపతులను ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల కరీంనగర్ నర్సారెడ్డి, మండల ఉపాధ్యక్షులు క్లస్టర్ ఇన్‌ఛార్జులు ఉప సర్పంచ్ కాటన్ రమణారెడ్డి, వనిపేట సుబ్బారెడ్డి, మంచాల శ్రీనివాసులు, ఏగినైన శ్రీనివాసులు, అధ్యక్షులు దొరస్వామి నాయుడు, సర్పంచ్ దాట్ల రమణారెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, డైరెక్టర్లు నాగిరెడ్డి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి కె రామారావు, జయలక్ష్మి, విఆర్‌ఓలు, టిడిపి నాయకత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడమే లక్ష్యం

ప్రజాశక్తి-బిట్రగుంట: రైతుల యోగక్షేమాన్ని తెలుసుకొని వారిని ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం అని బోగోలు టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు పేర్కొన్నారు. రైతన్న మీకోసం యాత్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం టిడిపి

మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారిని బి.శైలజ, కావలి ఏఎంసీ డైరెక్టర్ లేళ్లపల్లి సుధీర్ బాబు, విశ్వనాథరావుపేట వార్డు సభ్యులు చిలకపాటి జయరామయ్య కలిసి బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని రైతుల ఇళ్లకి తిరిగి వారి సమస్యలన అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ రామ్మోహన్ రావు, టిడిపి సీనియర్ నాయకులు ఇందుకూరు తిరుపతిరెడ్డి, తోట ప్రసాద్ వ్యవసాయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు :కోవూరు మండలం, లేగుంటపాడులో సోమవారం నిర్వహించిన రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంచసూత్రాలను అమలు చేసి రానున్న రోజుల్లో రైతును రాజును చేసేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, పీఏసీ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, ఎంపీటీసీ సునీల్ రెడ్డి, నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులను ముంచిన కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :కూటమి ప్రభుత్వం అన్నదాతలను అన్ని విధాలా ముంచిందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి కూటమి (టిడిపి) ప్రభుత్వం పూటు విమర్శలు సంధించారు. ''రై తన్న.. మీ కో సం'' అంటూ కూటమి ప్రభుత్వం మరో మోసానికి తెరలేపిందన్నారు. కార్యక్రమంలో, గ్రామంలో పర్యటిస్తు న్న కూటమి నాయకులకు "రావద్దు అన్న" అంటూ రైతులు ముఖం చాటేస్తున్నారని ఎద్దేవా చేశా రు. ఆయన వెంట వైసీపీ రాష్ట్ర నాయకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి, వైసీపీ మండల మాజీ చైర్మన్ టంగుటూరు పద్మనా భ రెడ్డి, మాజీ జెడ్పిటీసీ చిరంజీవి గౌడ్, మన్నెం సుబ్ర హ్మణ్యం గౌడ్, వైసీపీ కార్యకర్తలు, నాయకులున్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ

పలు సమస్యలపై కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం: ఆవాజ్ మండల కార్యదర్శి షేక్ మునీర్ అహ్మద్ కమిటీ సభ్యులతో కలిసి బుచ్చిరెడ్డి పాలెం మున్సి పాలిటీ పరిధిలో పలు

సమస్యలపై కమిషనర్ కు సోమవారం విన తిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ రోజురోజుకు అభివృద్ధి చెందుతుంటే ఈ క్రమంలో జనాభా అధిక సంఖ్యలో పెరుగు తున్నారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ బాలకృష్ణ వెంటనే ఆయన సిబ్బందితో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జాని బాషా, షేక్ పాచ, ఎస్‌డి షాకీర్, షేక్ ఖాదర్ బాషా, షేక్ మున్నా, షేక్ బాబు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-కలిగిరి: మండలంలోని కృష్ణారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని రాజుపాలెం ఎస్‌సి కాలనీలో నివసిస్తున్న గుర్రం వెంకటయ్యకు కళ్లు పూర్తిగా కనిపించక జీవనం సతమతమవుతూ, ఆర్థిక ఇబ్బందులు ఉన్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలిసింది. ఈ విషయాన్ని తెలిసిన వెంటనే ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హృదయపూర్వకంగా స్పందించి, బాధిత కుటుంబానికి ఐదు వేలు సహాయం అందించేందుకు ముం దుకొచ్చారు.